# కొత్త రచయితలు

## లవ్ స్టోరీ

### కవ్వించే మనసు

"నా కాలి చెప్పు విలువ చేయని నీవు నాకు లవ్ లెటర్ రాస్తావా?"

ఆ మాటకు ఒక్కసారిగా షాక్ తిన్నాడు గోపాల్.

ఆ మాటలు అన్నది — మిస్ మంజుల.

అతడి మెదడు మొద్దుబారిపోయింది.

ఊపిరి పీల్చుకోవడం కూడా మర్చిపోయి నంతగా టెన్షన్ ఫీలయ్యాడు.

ఆమె అలా అంటుందని అతడసలు ఊహించనే ఊహించలేదు.

రెండు నిమిషాలకు ముందెంత ఉత్సాహంగా వున్నాడో ఇప్పుడు అంత బాధగా ఉన్నాడు!

పక్కకు తల తిప్పి చూశాడు.

రోడ్డు పక్కన నడుస్తున్న వాళ్ళు అతన్ని చూస్తూ నడుస్తున్నారు.

తల వంచుకున్నాడు.

కళ్ళలోకి నీళ్ళొచ్చాయి. ఆ కన్నీళ్ళు కళ్ళ నుండి చెంపల మీదుగా జారక ముందే అతడా ప్రదేశం నుండి కదిలాడు.

వేగంగా ఇంటికి చేరుకున్నాడు.

ఇంట్లో ఎవరూ లేరు.



తలుపు తీసి లోపలికి నడిచి తలుపు వేసేసి వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు.

అప్పుడు అతని కళ్ళలోని నీళ్ళు చెంపల మీదికి జారాయి.

ఏడ్చాడు...
బిగ్గరగా ఏడ్చాడు...
కళ్ళనీరు ఇంకిపోయేంత వరకూ ఏడ్చాడు.
అలానే పది నిమిషాల వరకు ఉండి పోయాడు.
ఆలోచించసాగాడు.
మంజుల అలా ఎందుకందో అర్థం కాలేదతనికి, ఎంతగా ఆలోచించినా...
తన మీద ఇష్టం లేదా?
లేక నడి రోడ్లో తాను ప్రేమలేఖ అందించడం సంస్కార పద్ధతి కాదనా?
అసలు ఎందుకు అలా తిట్టింది? తాను ఏమన్నాడని... ప్రేమిస్తున్నానన్నాడు. తన మనస్సులో మాటలు నోటి వెంట రాలేక ప్రేమలేఖ ద్వారా చెప్పాలనుకున్నాడు. తాను ఇష్టం లేకపోతే కాదనాలి. అంతేకానీ ఇలా తనను తిట్టడం...

భరించలేకపోతున్నాడతను.
సరిగ్గా రెండు నెలలకు ముందు గోపాల్ ఎలా ఉన్నాడో అదే పరిస్థితిలో వున్నాడిప్పుడు.

రెండు నెలల క్రితం ఆ ఇంటికి కొత్తగా వచ్చారు గోపాల్, అతని తల్లిదండ్రులు.
ఇంటర్ చదివే గోపాల్ వచ్చిన రోజే ఎదిరింట్లో వుండే పదహారేళ్ళ అమ్మాయిని చూశాడు.

కొన్ని రోజులపాటు అప్రయత్నంగానయినా ఆ అమ్మాయిని పదే... పదే చూస్తున్నాడు.
కొద్ది రోజులయ్యాక ఆమె అంటే ఇష్టం ఏర్పడిందితడికి. ఆమె పేరు "మంజుల" అని తెలుసుకున్నాడు.

చిరునామా:

సిహెచ్. వేణు
సూర్యోదయ ప్రింటర్స్
హైదరాబాద్ రోడ్,
నిజామాబాద్ - 503 001





ప్రతి రోజూ ఆమెనే చూడసాగాడు.

ప్రతి రోజూ చూడడంతో ఆమెతో మాట్లా డాలన్న కోరిక కలిగింది గోపాల్‌కి.

ఏం చేయాలని ఆలోచించి..చించి..చివరికి లవ్ లెటర్ వ్రాయాలని నిర్ణయించుకున్నాడు. సమయం కోసం ఎదురుచూడసాగాడు.

ఒక రోజు తన తమ్ముడిని స్కూల్‌కి పంపెయ్యడానికి బయటికొచ్చిన మంజులను వెంబడించాడు.

స్కూల్లో తమ్ముడిని విడిచి బయటికొచ్చిన మంజులకు ఎదురెళ్ళాడు. ఆమె ఆగింది.

జేబులోంచి లెటర్ బయటకు తీశాడు.

"నాకు మీరంటే చాలా ఇష్టం. ఎన్నో రోజుల నుంచి మీకీ లెటర్ ఇవ్వాలనుకుంటు న్నాను" అని జేబులోంచి లెటర్ బయటకు తీయబోయాడు.

అంతలోనే అంతవరకు తల వంచుకు నిల బడ్డ మంజుల తల ఎత్తింది. తల ఎత్తి కోపంగా అంది —

మంజుల అన్న ఆ మాటకే అతడంతగా బాధపడ్తున్నాడు.

ఇదీ ఇప్పటి వరకు జరిగిన కథ.

* * *

"ఏం రా గోపీ! నీ కథ ఎందాక వచ్చింది?"

గోపాల్ స్నేహితుడు వినయ్ అడిగిన ప్రశ్న అది!

వినయ్ తనని వెక్కిరిస్తున్నట్టనిపించింది గోపాల్‌కి.

"సగంలోనే ఆగిపోయింది" అన్నాడు గోపాల్.

"మరి ఏమనుకున్నావు ప్రేమంటే! గోలీ కాయలు ఆడినంత తేలికనుకున్నావా?" అని నవ్వాడు వినయ్.

ఆ నవ్వు వ్యంగ్యంగా అనిపించింది గోపాల్‌కి.

గోపాల్‌కి కడుపు మండింది.

అయినా తమాయించుకున్నాడు.

* * *

కొద్ది రోజుల తర్వాత గోపాల్ స్నేహితుడు వినయ్ ఊహించనిది జరిగింది.

గోపాల్, మంజుల ఇద్దరూ కలిసి తిరుగుతూ కన్పించారు వినయ్‌కి.

ఆశ్చర్యపోయాడు వినయ్.

* * *

ఆ ఆశ్చర్యాన్ని అలాగే దాచుకొని తెల్లారి గోపాల్ ముందు బయటపెట్టాడు.

గోపాల్ నవ్వాడు.

నవ్వి.. నవ్వి.. ఆగాడు.

చెప్పాడు అప్పుడు..

"నన్ను తిట్టిందని ఆ రోజు చెప్పాను కదూ. కానీ తర్వాత తెల్సింది. రోడ్లో అలా అడిగి నందుకే తిట్టిందని... ఇప్పుడు ఇద్దరం పర స్పరం ప్రేమించుకుంటున్నాం" చెప్పాడు.

వినయ్ ఆశ్చర్యంతో బిగుసుకుపోయాడు.

అది గమనించిన గోపాల్ "పదు. ఛాయ్ తాగిస్తాను. హోటల్ కెళ్దాం" అని జేబులోంచి డబ్బులు తీయబోయాడు.

ఏదో కాగితం కింద పడడం చూసి వంగి దాన్నందుకొని జేబులో పెట్టుకోబోయి - ఆగి - దాన్ని తెరచి చూశాడు.

లవ్ లెటర్. తాను మంజులకు మొదట అందివ్వాలనుకున్న ఉత్తరమది. అలాగే జేబు లోనే వుండిపోయింది.

దాన్ని విసిరేసి నవ్వుకున్నాడు గోపాల్.

★


రిన్ కొద్దిగా చాలు.




ప్రచండమైన గొప్ప శక్తితో రిన్